
## టింబర్ డిపోలు, కర్రకోత మిషన్లు

# ఎత్తివేయండి..



వనం నాగయ్య, కెరటం న్యూస్

టింబర్ డిపోలు, కర్ర కోత మిషన్లు ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఖమ్మం 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ పరిధిలో ఉన్న టింబర్ డిపోలు, కర్ర కోత మిషన్లు ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్ కు, అసిస్టెంట్ కమిషనర్ కు, మున్సిపాలిటీ కమిషనర్ కు శ్రీనివాస్ నగర్ ప్రజలు వినతి పత్రలు అందిం చారు. వీటి వలన ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందుల పడుతున్నారని మరియు వాతావరణ కాలుష్యం వల్ల శ్వాసకోశ సంబంధించిన వ్యాధులు క్యాన్సర్ లాంటి జబ్బులు కు గురవుతున్నారని విన్నవించారు. అలాగే ఈ ప్రాంతంలో విద్యా సంస్థలకు కొన్నివేల మంది విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాఠశాలలకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఉంది ఎందుకంటే పెద్ద పెద్ద లారీల్లో హెవీ లోడ్ వేసుకుని మొద్దులు తీసుకుని వెళ్తున్నారు. రోడ్డుమీదనే మొద్దులు వేస్తున్నారు దీనివలన హెడ్ క్వార్టర్ లో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. సమయానికి స్కూలు పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే వెళ్లలేక పోతున్నారు. కావున మా శ్రీనివాస్ నగర్ ప్రజల యందు దయవుంచి ఈ టింబర్ డిపోలను మరియు కర్ర కోత మిషన్ లను ఇక్కడ నుంచి ఖమ్మం చివరకు తరలిం చాలని కోరారు.



సానుకూలంగా అధి, కారులు స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుం టామని అన్నారని తెలిపారు. అలాగే శ్రీనివాస్ నగర్‌లో నివసించే పేద ప్రజల గుడిసెలను తొలగించవద్దని హైకోర్టు నుంచి తీసుకొచ్చిన స్టే ఆర్డర్ కాఫీ ని 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్డ నగేష్ గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తప్పుడు లేఅవుట్ తీసుకొచ్చి గత 30 సంవత్సరాలగా నివసించే పేద ప్రజల గుడిసెలు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్డ నగేష్ మాట్లాడుతూ 27వ డివిజన్లో నివసించే పేద ప్రజలకు ఇచ్చిన 58వ జీవో ప్రకారం పట్టాలు పొందిన లబ్ధిదారులకు హైకోర్టు నుండి స్టే ఆర్డర్ తీసుకురావడం జరిగిందని కేసు నడుస్తున్న అన్ని రోజులు వరకు ఎక్కడ గుడిసెలు అక్కడే ఉండే విధంగా హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వమని పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని చేస్తున్న అభివృద్ధి పనులు చూసి వారవలేక బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయం ప్రజలు గమనించాలని కోరారు.